## ప్రజలు వేలాదిగా తరలి రావాలి

### బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



మురుకుంట్ల అరవింద్ శర్మ

ఆర్కే పురం, ఏప్రిల్ 25: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్.కె.పురం డివిజన్‌లో ఏర్పాటు చేసే సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, విరక్తి చెందిన ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే కేసీఆర్ సభ అంటేనే అధికార పార్టీలో అలజడి మొదలైందన్నారు. 420 హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. 14 ఏళ్ల ఉద్యమం తర్వాత పదేళ్లలో రాష్ట్రానికి అద్భుతమైన పాలన అందించారని, తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టారన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించడమే కాంగ్రెస్ ప్రభుత్వం నైజం అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం సంతోషంగా లేదని విమర్శించారు.

## రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రానున్నారు: కొప్పుల



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి

మన్సూరాబాద్, ఏప్రిల్ 25: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధి కె.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కనీవినీ ఎరుగని రీతిలో రజతోత్సవ సభ జరగబోతుందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభను ఉద్దేశించి చేసే ప్రసంగంపై ప్రజలు ఆసక్తితో ఉన్నారన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు జంకుతోందన్నారు. ఆదివారం నిర్వహించే సభ దేశానికే మార్గ నిర్దేశం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంగల్ చంద్రమోహన్, వల్లబ్ అరుణ్ కుమార్, నాంపల్లి బాలరాజు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీ నగర్ నుంచి భారీగా తరలి వెళ్దాం



చైతన్యపురి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి. అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్,తదితరులు





గడ్డిఅన్నారం డివిజన్‌లో పార్టీ జండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి. అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, తదితరులు

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు ఎల్బీనగర్ నుంచి భారీగా తరలి వెళ్దామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఈ నెల 27న వరంగల్ వద్ద నిర్వహించే వేడుకల్లో భాగంగా నియోజకవర్గ పరిధిలో గడ్డిఅన్నారం, చైతన్యపురి, కొత్తపేట డివిజన్ లలో బీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అతిథిగా సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఈ నెల 27న జరిగే సభను నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడుశ్రీశైలం యాదవ్, మహిళా అధ్యక్షురాలు మల్లికా, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, మహిళా అధ్యక్షురాళ్లు నాగలక్ష్మి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత పాల్గొన్నారు.





కొత్తపేట డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి. మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి

## జీఎస్ఐలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సిద్దోజి రావు

మన్సూరాబాద్, ఏప్రిల్ 25: అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎంతో ఆదర్శనీయుడని డాక్టర్ సిద్దోజి రావు కొనియాడారు. బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సూరజ్ దామోజీ పటబాజే, డాక్టర్ ఎస్. సిద్దోజి రావు ముఖ్య అతిథులుగా కార్యక్రమానికి హాజరై ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్దోజి రావు మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన వెనుకబడిన కులాలు, వర్గాలు అభ్యున్నతి చెందగలుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేష్, మాజీ రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ, డీడీజీలు ఎల్పీ సింగ్, ఎం.ఎం. ప్రవీణ్, ఎస్ .ఎన్. పాత్ర, అజయ్ నిర్వాన్, కేవీ మారుతి, ఎస్. రవి, తదితరులు పాల్గొన్నారు.

### పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.











## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, ఏప్రిల్ 25: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అస్మాన్ ఘడ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ జయనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 8:30 నుంచి 9: 30 గంటల వరకు, 11 సలీం నగర్, 11కేవీ ఫరాత్ హాస్పిటల్ ఫీడర్ల పరిధిలో ఉదయం 9:30 గంటల నుంచి 10:30 వరకు, 11కేవీ అష్రాఫ్ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 10:30 వరకు, 11కేవీ పల్టన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి 4:30 గంటల వరకు, 11కేవీ అక్బర్ బాగ్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4: 30 గంటల నుంచి 5:30 గంటల వరకు, 11కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 5 గంటల నుంచి 5:30 గంటల వరకు ఆయా ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### లక్ష్మి నగర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో....

లక్ష్మి నగర్ కాలనీ సబ్ స్టేషన్ 33/11కేవీ విజయనగర్ కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9: 30 గంటల నుండి 10: 30 గంటలు, వినయ్ నగర్ ఫీడర్ పరిధిలోని కృష్ణా నగర్, వినయ్ నగర్, ఎన్ఎస్ఆర్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, శ్రీనివాస్ నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## 'విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి'



తేజస్వినికి నగదు అందజేస్తున్న యాలాల శ్రీనివాస్, తదితరులు

కందుకూరు, ఏప్రిల్ 25: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని బాచుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాలాల శ్రీనివాస్ తెలిపారు. గ్రామానికి చెందిన పోలా తేజస్విని ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నేదునూర్ మోడల్ కళాశాలలో ఎంపీసీ గ్రూపులో 954 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలవడంతో ప్రతిభ అవార్డు కింద రూ 10 వేలు అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులను ఆదుకోవాలని సూచించారు. బాగా కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కొంతం అంజి రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమకారుడు కొంతం లింగారెడ్డి, కప్పాటి అంజిరెడ్డి, నగేష్ గౌడ్, మోడల్ స్కూల్ టీచర్ హరీష్ గౌడ్, పెంటయ్య, విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



సైదాబాద్, ఏప్రిల్ 25: సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్షన్ ఇక్బాల్ కాలనీ ఫుట్‌పాత్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 40 సంవత్సరాలు వయసు కలిగిన ముస్లిం వ్యక్తి మృతదేహం గుల్షన్ ఇక్బాల్ కాలనీ ఫుట్ పాత్ పై ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీన పరుచుకుని ఉస్మానియాస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని ఎస్సై శివప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 8712661269, 8712662066 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

### తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ



పహల్గాం మృతులకు నివాళిగా క్యాండిల్ లను వెలిగించి సంతాపం తెలుపుతున్న టీసీఏటీ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 25: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ శుక్రవారం మలక్‌పేట మార్కెట్లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, రైతులు, కొనుగోలుదారులు, హమాలీలు, చాటకూలీలు, ఉల్లిగడ్డ, మిర్చి, చింతపండు వ్యాపారులు, అసోసియేషన్ల సభ్యులు వేలాదిగా పాల్గొన్నారు. పాకిస్థాన్ కు, టెర్రరిస్టులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, మార్కెట్లోని వీధుల గుండా మార్కెట్ గేట్ – 1 నుంచి విజయవాడ జాతీయ రహదారి మీదుగా మార్కెట్ ఎగ్జిట్ గేటు – 2 నుంచి ఎంట్రన్స్ చెక్ పోస్ట్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా క్యాండిళ్లు వెలిగించి మృతులకు నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, దశాబ్దాలుగా దేశం పైకి సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ సైనికులను, అమాయక ప్రజలను పొట్టన బెట్టుకుంటున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందదన్నారు. దేశం వైపు కన్నెత్తి చూడాలంటే వెన్నులో వణుకు పుట్టే విధంగా కఠినమైన చర్యలు తీసుకొని తీవ్రవాదాన్ని పూర్తిగా అంతమొందించాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం కఠినమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీవ్రవాదం అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు దేశ ప్రజలంతా అండగా ఉంటారన్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీసీఏటీ కార్యదర్శి బట్కిరి వివేకానంద్, ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుగ్గ జగదీష్ కుమార్, ఎం కృష్ణ, దడువై ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సత్య లింగం, ఎం. శ్యామ్ రావు, ఎక్స్ పోర్ట్ ప్రెసిడెంట్ శంకర్, వి. వెంకటేష్, మార్కెట్ మాజీ డైరెక్టర్ మైల రవి కాంత్, ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, హమాలీ సంఘం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రాజు, మార్కెట్ ఉపసంచాలకులు ( ఎస్‌జీఎస్) దామోదర్, గ్రేడ్ – 1 కార్యదర్శి చిలుక నరసింహారెడ్డి, వంజరి వినోద్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

### పహల్గాం ఉగ్రదాడి అమానుషం...

చంపాపేట్, ఏప్రిల్ 25:జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది భారత పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి అమానుషమని ఖండిస్తూ నగరం లోని చంపాపేట డివిజన్ పరిధి కర్మన్ ఘాట్ డిఫెన్స్ కాలనీ పార్కులో పరిసర కాలనీలవాసులు, బీఆర్ఎస్ సీనియర్ నేత గోగి రెడ్డి అంజిరెడ్డి నేతృత్వంలో శుక్రవారం ఉదయం పహల్గాం మృతుల పట్ల మౌనం పాటించి, ముష్కరుల దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ... ఉగ్రవాదులు, పర్యాటకులపై దాడులు చేయడం తీవ్ర అమానుషమని వారు తెలియజేశారు. భారతీయుల సహనాన్ని చేతగానితనంగా భావించి పాకిస్థాన్ గాంభీర్యం చాటుకోవడం అమాయకత్వం అన్నారు. తమ దేశ ఆచారాలను, కట్టుబాట్లను, భారత రాజ్యాంగ విలువలను దిగజార్చుకోవద్దన్న ఒకే ఒక్క లక్ష్యంతో, ఓర్పుతో, తమ దేశ సాయుధబలగాలు వ్యహరిస్తున్నారే తప్ప, ఉగ్రవాదులను అంతమొందించడం పెద్ద పనేమీ కాదని వారు ఉగ్రవాదులను హెచ్చరించారు. భారతీయుల సహనాన్ని పాకిస్థాన్ ఉగ్రవాదులు పరీక్షిస్తే వారి పతనాన్ని వారే కోరుకున్నట్లేనని సూచించారు.

### ఉగ్రవాదాన్ని తుది ముట్టించాలి

బడంగ్ పేట్, ఏప్రిల్ 25:బాలాపూర్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడాన్ని బాలాపూర్ గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఈ దారుణ ఘటనకు నిరసనగా బాలాపూర్ వేణుగోపాలస్వామి దేవాలయం నుండి గణేష్ చౌక్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. దేశాన్ని విడదీసే కుట్రలకు తలవంచే ప్రసక్తి లేదని, ఉగ్రవాదాన్ని జాతీయ ఐక్యతతో సమూలంగా నిర్మూలించాలని వివిధ పార్టీల నేతలు అన్నారు. ఈ దాడిని గ్రామస్తులు ఖండిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భద్రత బలగాల పోరాటానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ వాసులు మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, బీజేపీ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగేటి లక్ష్మి లక్ష్మారెడ్డి, తిమ్మని గిరీష్, బాలాపూర్ నాయకులు అంజా బాలరాజ్, ఇక్కే శ్రీనివాస్, కృష్ణమరాజ గౌడ్, నరేందర్, నాగేష్ , కొండల్, శివకుమార్, అరవింద్, యాదగిరి, నరేష్, సందీప్, చందు, బాలాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పహల్గాం ఉగ్రదాడి దుర్మార్గం

కందుకూరు, ఏప్రిల్ 25 : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది పర్యాటకులపై ఉగ్రదాడి దుర్మార్గమని మైనార్టీ నాయకుడు, మాజీ వార్డ్ నెంబర్ మహమ్మద్ ఖదీర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.





ఉగ్రవాద చర్యలకు నిరసనగా బాలాపూర్‌లో ర్యాలీ

# నల్ల రిబ్బన్లతో ముస్లింల నిరసనలు



నల్ల రిబ్బన్లను కట్టుకొని ప్రార్థనలకు మసీదులోకి వెళ్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 25: పహల్గాంలో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో మరణించిన వారికి ఆత్మకు శాంతి కలగాలని, ఉగ్రవాదుల దుశ్చర్యలను ఖండిస్తూ ఎంఐఎం పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం మసీదుల్లో నమాజుల్లో పాల్గొన్న ముస్లింలందరూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక నమాజులో పాల్గొన్న వారందరూ తమ కుడి చేతికి నల్ల రిబ్బును ధరించి ప్రార్థనలు చేశారు. మలక్ పేట నియోజకవర్గంలోని సైదాబాద్, అక్బర్ బాగ్, చంచల్ గూడా, అజంపుర, మూసారాంబాగ్ డివిజన్లో పరిధిలోని తదితర ప్రాంతాల్లోని మసీదుల్లో, ఈద్గాల్లో నిరసన తెలిపారు. మసీదులో ప్రార్థనల అనంతరం మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ, కాశ్మీర్‌కు వెళ్లిన పర్యాటకుల పట్ల తీవ్రవాదులు జరిపిన కాల్పుల దుశ్చర్యలను ఖండించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచి సంఘీభావ ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## కొండా లక్ష్మణ్ రాబోయే తరానికి ఆదర్శప్రాయుడు



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న గణేష్ నేత, సంఘం ప్రతినిధులు

ఆర్కే పురం, ఏప్రిల్ 25. త్వరలోనే కొత్తపేట చౌరస్తాలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుణ్య గణేష్ నేత తెలిపారు. శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్లోని ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ అసిఫాబాద్ జిల్లాలోని వాకండి మారుమూల గ్రామంలో జన్మించి, ఆయన జీవితమంతా ప్రజల సంక్షేమానికే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన మంత్రి పదవినే వదులుకొని, ఉద్యమ బాట పట్టారని గుర్తుకు చేశారు. అలాంటి గొప్ప మనిషి విగ్రహాన్ని కొత్తపేటలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. బాపూజీ స్ఫూర్తి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చిలివేరు కాశీనాథ్, గజం అంజయ్య, కర్నాటి ధనంజయ, తడక యాదగిరి, గుజ్జ సత్యం, కోమటి సత్యనారాయణ, గంజి కిషోర్, రాపోలు సుధాకర్, శ్రీశైలం, సూర్యనారాయణ, భగవాన్, కౌకుంట్ల రవితేజ, గడ్డం లక్ష్మీ నారాయణ, జిల్లా జగన్నాథం, రావిరాల సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ప్రీ పీహెచ్‌డీ (పీహెచ్‌డీ కోర్స్ వర్క్) పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ పరీక్షలను ఈనెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ సాంకేతిక కారణాల రీత్యా దానిని వాయిదా వేసుకున్నట్లు వివరించారు. పరీక్షలను తిరిగి నిర్వహించబోయే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

### లాంగ్వేజెస్ కోర్సుల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపరుకు రూ.10,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పీవీటీ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వీఎం హోమ్ వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు

### ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

ఆర్కే పురం, ఏప్రిల్ 25 : కాశ్మీర్లోని పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా నిరసిస్తూ సరూర్‌నగర్ పట్టణంలో పీవీటీ మార్కెట్, వీఎం హోమ్ వాకర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో వేలాదిమంది వీఎంహోమ్ చౌరస్తా నుండి కొత్తపేట చౌరస్తాలోని పీవీటీ మార్కెట్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తపేట చౌరస్తా పీవీటీ మార్కెట్ వద్ద జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, ఈ దేహం ముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీఎం హోమ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుబేర బాలకిషన్ , పీవీటీ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కైరంకొండ ధనుంజయ నేత, జనరల్ సెక్రెటరీ భువనగిరి శ్రీనివాస్ నేత. ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీధర్ నేత, జనరల్ సెక్రెటరీ నోముల కబీర్దాస్ గౌడ్. కోశాధికారి జక్కుల శ్రీశైలం యాదవ్, ఆర్గనైజర్లు, ఐలయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.